క్లుప్తంగా

కలసికట్టుగా పోరాడాలి



మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

విజయనగరం ఫోర్ట్: మాదిగ, ఉప కులస్తులంతా ఐక్యంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో సోమవారం రాత్రి జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించాలంటే అందరూ కలసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతితో పాటు రెల్లి కులస్తులు కలిసి రావాలన్నారు. వర్గీకరణకు అనుకూలంగా ఉన్న పార్టీకి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాజకీయంగా మాదిగలు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్, భోగి శ్రీను మాదిగ, సుబ్బారావు మాదిగ, బిశ్వాల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మెగా ఫ్యామిలీపై అభిమానంతో..



మజ్జిగ పంపిణీ చేస్తున్న మెగాస్టార్ అభిమానులు

విజయనగరం టౌన్: సినీనటుడు అల్లు శిరీష్ పుట్టినరోజు వేడుకలను మెగాస్టార్ జిల్లా అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా అభిమానులు విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కృష్ణ థియేటర్ వద్ద ఎండలో ప్రయాణాలు చేసే వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభిమానులు రంగా, నానాజీ, చక్రవర్తి, యోగేష్ శ్రీను, రమేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న భాస్కరరెడ్డి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్.భాస్కరరెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా విజయనగరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బింగివీధి దుర్గాలమ్మ ఆలయం ప్రాంగణంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. అలాగే అక్కడ ఉన్నవారందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భాస్కరరెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగేళ్లగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిన యువ ముఖ్యమంత్రి సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంల సంఘం సభ్యులు పి.వెంకటరెడ్డి, వాకాడ శ్రీను, రమేష్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, ఎన్ఎస్ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉద్యోగుల నిరసన



నిరసనలో పాల్గొన్న ఏపీజేఏసీ అమరావతి జిల్లా కమిటీ సభ్యులు

విజయనగరం అర్బన్: ఏపీజేఏసీ అమరావతి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన కార్యక్రమం మంగళవారం కొనసాగింది. మూడో దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా సమూహిక నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ కేవీ రమణ రాజు, సెక్రెటరీ జనరల్ ఎ.విజయకుమార్, కోశాధికారి వి.పద్మనాభం, రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షుడు టి.గోవింద, ఆర్‌టీసీ ఉద్యోగ సంఘం నాయకులు పి.భానుమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ సంఘం నాయకులు గోవింద్, డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు అప్పలనాయుడు, యూనిటీ సంఘ నాయకులు కల్పన, శంకరరావు, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపటి నుంచి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

డెంకాడ: మండలంలోని పినతాడివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన కోదండ రామ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను జూన్ 1 నుంచి నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. విష్వక్సేనస్వామి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనం, పరిషత్ ప్రాయశ్చిత్తం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం అంకురారోపణ, మండప పునః పూజలు, అగ్ని ప్రతిష్ఠాపన, మూలమంత్ర హోమాలు, విగ్రహాలు తిరువీధి, జలాదివాసం, క్షీరాధివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజులు పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నాలుగేళ్లుగా రాష్ట్రంలో సువర్ణ పాలన



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ:

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలకు సువర్ణ పరిపాలన అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గం పరిశీలకుడు అందవరపు సూరిబాబు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని నడిపల్లి గ్రామంలో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన చేస్తున్నారన్నారు. కుల, మత, వర్గ బేధాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పేదలకు అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇస్తే వాటిని శ్మశానాలుగా పోల్చిన మాజీ సీఎం చంద్రబాబు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సెంటు భూమైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. స్వర్గీయ ఎన్‌టీ రామారావు హయాంలో రూ.2లకు కిలో బియ్యం తప్ప తెలుగుదేశం పార్టీ హయాంలో ఇప్పటివరకు చేసింది ఏమీలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చకుండా, ఇప్పుడు అధికారం కోసం కొత్తహామీలు ఇస్తున్నారని, మహానాడులో ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వైఎస్సార్‌సీపీకి ప్రజలు అండగా ఉండి ఓటుతో ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ ఎన్.సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధిలు మహంతి శ్రీనివాసురావు, మహంతి జనార్దనరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, దాడిశెట్టి త్రినాథరావు, వల్లంశెట్టి వెంకటప్పారావు, గుజ్జు సురేస్‌రెడ్డి, గాబు సూరప్పన్నరెడ్డి, డి.గోవిందరావు, టొంపల సీతారాం, డి.లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే సమాజంలో గుర్తింపు

● జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్‌రావు

విజయనగరం ఫోర్ట్: సేవాభావం కలిగిన సంస్థలకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సాయి ఆస్పత్రిలో మంగళవారం ప్రతిభావంతులైన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. సాయి ఆస్పత్రి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచిపేరు తెచ్చుకుందన్నారు. ఏటా ఆస్పత్రి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పేద, మధ్యతరగతి వర్గాల వారికి ఉచిత వైద్య సేవలు అందించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా రూ.5 లక్షలతో 50 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో కేవీ సూర్యనారాయణరాజు (పులిరాజు), కుసుమంచి సుబ్బారావు, పి.వి.పద్మనాభం, లచ్చి రెడ్డి, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంపై అవగాహన

విజయనగరం రూరల్: మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, రవాణా శాఖ ఆధ్వర్యంలో విజయనగరం కార్పొరేషన్ పరిధి, ఎత్తు బ్రిడ్జి కూడలి వద్ద మంగళవారం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ టి.సుదర్శనం, రవాణా శాఖ అధికారులు యు.దుర్గాప్రసాద్, కె.ఎస్.రవిశంకర్, ఐశ్వర్యలక్ష్మి కాలుష్య నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. రెడ్ సిగ్నల్ వచ్చే సమయంలో వాహనాల ఇంజిన్ ఆపేస్తే ఇందనాన్ని ఆదా చేయడంతో పాటు కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టవచ్చన్నారు. ప్రజలు ఇంధనంతో నడిచే వాహనాల కంటే ఎలక్ట్రికల్ వాహనాల వినియోగంపై ఆసక్తి చూపాలన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



సంక్షేమ పథకాల లబ్ధిపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

పూసపాటిరేగ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నడిపల్లి, చిననడిపల్లి గ్రామాల్లో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలన్నదే సీఎం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదని గ్రామ సచివాలయాలను, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోజవర్గం పరిశీలకుడు అందవరపు సూరిబాబు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, పార్టీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ ఎన్.సత్యనారాయణరాజు, ప్రజాప్రతినిధిలు మహంతి శ్రీనివాసురావు, మహంతి జనార్దనరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, వల్లంశెట్టి వెంకటప్పారావు, దాడిశెట్టి త్రినాథరావు, గుజ్జు సురేస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలూ బాగున్నారా..

నడిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సందర్శించి అక్కడి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని అంగన్‌వాడీ కార్యకర్త అనితకు సూచించారు. రూ.500 ఇచ్చి పిల్లలకు మిఠాయిలు కొని పెట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రామారావు, ఐసీడీఎస్ పీఓ ఎస్తేరురాణి, సూపర్‌వైజర్ ఎ.సత్యవతి తదితరులు ఉన్నారు.

టైలరింగ్‌తో స్వయం ఉపాధి

● జిల్లా జాబ్స్ మేనేజరు మార్టిన్



టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జేడీఎం మార్టిన్

నెల్లిమర్ల: మహిళలకు ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధిని అందించే లక్ష్యంతో వైఎస్సార్ క్రాంతి పథం, డీఆర్‌డీఏ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాబ్స్ మేనేజరు(జేడీఎం) డి.మార్టిన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో భారత్ డైనమిక్ లిమిటెడ్ సౌజన్యతో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. శిక్షణ అందిస్తున్న తీరు, కేంద్రంలో సౌకర్యాలపై ఆరా తీశారు. శిక్షణ అనంతరం ఆసక్తి ఉన్న వారికి విజయవాడలో ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. పెళ్లి కాని మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఉద్యోగాలకు వెళ్లలేని వారు ఇంట్లోనే టైలరింగ్ యూనిట్ ఏర్పాటుకు పీఎంఈజీపీ, స్త్రీనిధి ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు. శిక్షణ పొందిన మహిళలందరికీ స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జేడీఎం పేర్కొన్నారు. ఆయన వెంట వైకేపీ ఏపీఎం ఎల్.సత్యనారాయణ, ట్రైనర్లు బి.నాగమణి, ఎస్.సునీత ఉన్నారు.

జూన్ 30లోగా పనులు పూర్తిచేయాలి

● కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు



అభివృద్ధి పనుల ప్రగతిపై సమీక్షిస్తున్న కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఛాంబర్‌లో ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ల వారీగా చేపట్టిన పనుల పురోగతిపై ఆరా తీశారు. 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో గుర్తించిన పనులు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. అలాగే నగరంలో అసంపూర్తిగా ఉన్న ప్యాచ్ వర్క్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లకు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కొత్తగా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నగరాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో ఈఈ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అధికారి పట్నాల వెంకటేశ్వరరావు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం



సన్మానం పొందిన వలంటీర్లతో ప్రజాప్రతినిధులు, అధికారులు

డెంకాడ: ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేందుకు సేవకులుగా పని చేస్తున్న గ్రామ వలంటీర్లను ప్రభుత్వం తగిన రీతిలో గౌరవించి, సత్కరించిందని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని పినతాడివాడ సచివాలయంలో గ్రామ వలంటీర్లను మంగళవారం సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంచి లక్ష్యంతో వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఆయన ఆశసాధనకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, ఎంపీడీవో డీడీ స్వరూపారాణి, సర్పంచ్ లెంక లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అచ్చంనాయుడు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

● డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం: రాష్ట్రంలో నాలుగేళ్ల ప్రజారంజక పాలన చారిత్రాత్మకం, సంచలనమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్.బంగారునాయుడు, జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ అన్నారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసం వద్ద నగరంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంగళవారం సంబరాలు నిర్వహించాయి. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, పార్టీ సీనియర్ నాయకుడు కె.కృష్ణారావు, నగర పార్టీ అధ్యక్షుడు ఆశపు వేణులు కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవశకానికి నాంది పలికే విధంగా నవరత్నాలను అమలు చేస్తూ, ప్రజలందరి మన్ననలను పొందుతున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శతశాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పాలన అందించడం దేశం మొత్తం ఆదర్శంగా తీసుకుంటోందని చెప్పారు. దివంగత వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ.. విద్య, వైద్యానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

చంద్రబాబు అంటేనే వెన్నుపోట్లు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేరు చెబితే సంక్షేమ పాలన గుర్తుకొస్తుందని.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోట్లు, నయవంచన గుర్తుకు వస్తుందని విమర్శించారు. దివంగత ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి, ఆయన పార్టీని లాక్కొని, ఇప్పుడు ఆ మహానుభావుడు శతజయంతి ఉత్సవాల పేరిట దొంగ నాటకాలకు చంద్రబాబు తెర తీశారని దుయ్యబట్టారు. ఎన్ని వాగ్దానాలు చేసినా, ఇంకెన్ని కొత్త హామీలు ఇచ్చినా చంద్రబాబును ప్రజలు విశ్వసించరని స్పష్టం చేశారు. మరో 30 ఏళ్ల కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడించారు. ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జిలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా సంక్షేమం

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్: అర్తమూరులో పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



గంట్యాడ: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

చీపురుపల్లి రూరల్ (గరివిడి): ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత, ప్రజారంజక పాలన అందిస్తున్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి మండలంలోని అర్తమూరు గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను ఆరా తీశారు. ముందుగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గ్రామంలో విద్యుత్ సమస్యను సర్పంచ్ పొన్నాడ కుమార్ జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యను పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు జెడ్పీ చైర్మన్ సూచించారు. గ్రామంలో శివాలయం వీధి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.22లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ జి.భాస్కరరావు, తహసీల్దార్ టి.గోవింద్, ఎంపీటీసీ పతివాడ గురునాయుడు, వైస్ సర్పంచ్ గులివిందల పైడితల్లినాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు,వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయుడు, కోనూరు, కాపుశంబాం పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఎలకల అప్పలనాయుడు, లెంక శ్రీరాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

లక్కవరపుకోట: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. వీరభద్రపేట గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు చెప్పిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు,ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు ఏడువాక పాపమ్మ, ఏడువాక కిశోర్, ఎంపీటీసీలు ఏడువాక లక్ష్మి,యడ్ల కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

బడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యం

గంట్యాడ: బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని కితుబర్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, సర్పంచ్ రఘుమండ చినఅప్పలనాయుడు పాల్గొన్నారు.

పథకాలతో పేదల ఆర్థికాభివృద్ధి

గుర్ల: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసి నాయుడు అన్నారు. చింతపల్లిపేటలో రెండో రోజు మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్య క్రమం నిర్వహించారు. నాయకులు బెల్లాన బంగారునాయుడు, బోళ్ల సుబ్రహ్మణ్యం, జమ్ము అప్పలనాయుడు, ఎంపీడీఓ కల్యాణి పాల్గొన్నారు.

భూ రీసర్వేకు సహకరించండి

వేపాడ: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు– భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూరీసర్వేకు రైతులు అంతా సహకరించాలని తహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు కోరారు. మండలంలోని అరిగిపాలెం, చామలాపల్లి పంచాయతీల్లో బుధవారం నుంచి రీసర్వే చేపట్టనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. చామలాపల్లిలో నిర్వహించిన సభలో తహసీల్దార్ మాట్లాడుతూ రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులంతా రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్వే చేసే సమయంలో ఎవరి భూములు వద్ద వారు ఉంటూ సిబ్బందికి సహకరించాలని అన్నారు. అరిగిపాలెం గ్రామసభలో ఉపతహసీల్దార్ సన్యాసినాయుడు రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా శివ, పార్వతుల కల్యాణం

వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో శివాలయం వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు మేడపాటి కిశోర్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి శివ, పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కల్యాణం వీక్షించారు. బుధవారం మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రాజరాజేశ్వరీ దేవికి ప్రత్యేక పూజలు

బొండపల్లి: జ్యేష్ఠ శుద్ధ దశమి హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవుపల్లి గ్రామంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో మంగళవారం ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దూసి శ్రీధర్ శర్మ అమ్మవారిని గౌరీ దేవిగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజలు చేశారు.